

## బాధిత కుటుంబాలకు శ్రీనివాస్ రెడ్డి చేయూత




**రాయపర్తి/నవంబర్ 17(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో చిలువేరు కొమురమల్లమ్మ,పెండోట రామనాథం ఇటీవల మరణించగా సోమవారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫోండేదన్ ఆధ్వర్యంలో కుటుంబానికి చొప్పున 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన బాధ రవి కాలుకు గాయమై చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,అనారోగ్యంతో బాధపడుతున్న ఈర్ల తీర్మల్ కూతురు లను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్,గుడెల్లి వెంకటయ్య, కోలా కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఐత జంపి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన. ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు.దశరథ్ నాయక్.



**తల్లాడ/నవంబర్ 17(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం. మాల్సూర్ తండా గ్రామ కాపరుస్తుడు బానోత్ నరసింహ నాయక్. జమీలిబాయి.జేష్ఠ కుమారుడు.చి.నరేష్ నాయక్.చి.ల.సౌ. పల్లవి బాయి లా పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు. గోర్ బంజారా జాతీయ రత్న అవార్డు గ్రహీత.ధర్మసోత్ దశరథ్ నాయక్. ఈ చూడముచ్చట జంటకు ఎల్లప్పుడూ సంత్ సేవాలాల్ మహారాజ్. మేరమా యాడిలా ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని దీవించారు.

## ఘన నివాళులు అర్పించిన నాయకులు



**తల్లాడ/నవంబర్17 (జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇసనపల్లి అప్పయ్య, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,నరసింహారావు, రేగళ్ల ఎర్ర శ్రీనివాసరావు, రాంబాబుపాస్టర్లు,శ్రీనివాసరావు, డేవిడ్ రాజు,వెంకటేశ్వరరావు , నారపోగు ప్రసాద్ బాబు,పాస్టర్లు,దితరులు కార్యక్రమంలో ఉన్నారు.

## 19న భీమదేవరపల్లి కబడ్డీ జోన్ సెలెక్షన్స్

### - జోన్ ఛైర్మన్ మాచర్ల కుమారస్వామి

**భీమదేవరపల్లి/నవంబర్17 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి జోన్ (భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్) మండలాల జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్ ఈనెల 19న నిర్వహిస్తున్నట్టు జోన్ ఛైర్మన్ మాచర్ల కుమారస్వామి సోమవారం తెలిపారు. మండలంలోని కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ మెమో వెంట తెచ్చుకోవాలని, 18 జనవరి 2006 తరువాత జన్మించి బాలురు బరువు 70, బాలికలు 65 కేజీలు ఉండాలని సూచించారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23వ హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి జూనియర్ బాల, బాలికల టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలిపారు. జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు క్రీడాకారులు తీసుకురావాలని గౌరవ అధ్యక్షులు సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ఎస్. రవీందర్, ఏ. శ్రీనివాస్.ఎం. కర్ణాకర్, నాగరాజు కోరారు.



## మల్లారం గ్రామం లో ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడులు

### మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించిన జక్కంపూడి





**తల్లాడ/నవంబర్17(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం మల్లారం గ్రామం లో శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి కళ్యాణ మండపం లో అర్చకులు కంచెల సతీష్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం స్వాముల ఇరుముడి కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. గురు స్వామి ఎర్రి. నరసింహ రావు ఆధ్వర్యంలో 49 మంది స్వాములు ఒక్కసారే ఇరుముడి కట్టించుకొని శబరిమల బయలుదేరి వెళ్లడం జరిగింది.ఇరుముడి కార్యక్రమానికి వచ్చినటువంటి భక్తులకు అన్న ప్రసాదం పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఎర్రి నరసింహారావు, దాసరి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీను, చౌద సీతారామయ్య, దుగ్గిదేవర తిరుపతిరావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపిశెట్టి. వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా. సుధాకర్,జక్కంపూడి. కిషోర్,దగ్గుల. రఘుపతి రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ దీవెల క్రి ష్ణయ్య,జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు కటికి. కిరణ్,గుజ్జర్ల పూడి. చింటూ, షేక్. జమాల్ పాషా, షేక్. నాగులు మీరా,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో కవిత పర్యటన

**సత్తుపల్లి/నవంబర్17(జర్నలిస్ట్ వార్త):** జాగృతి జనం బాట కార్యక్రమం లో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పెనుబల్లి మండలం టేకులపల్లి లోని మోడల్ స్కూల్ ను సందర్శించారు. హాస్టల్ భవనం పెచ్చులు ఊడటం, ఇటీవల బోజనంలో బొద్దింకలు, పురుగులు రావడంవల్ల విద్యార్థులు అస్వస్థత గురికావడంవంటి అనేక సమస్యలనుఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

**బొగ్గు బ్లాక్ లను ప్రైవేట్ పరం చేయవద్దు**

బొగ్గు బ్లాక్ లను ప్రైవేటుపరం చేయవద్దని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సత్తుపల్లి లోని ఓసి లో ఆమె కార్మికులతో మాట్లాడారు. డిపెండెంట్ లకు ఉద్యోగాలు, కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు రూ.1200 వేతనం ఉద్యోగ



భద్రత కల్పించాలని కోరారు. ఈనెల 19న జరిగే సీఎం డి కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం యతాలకుంట వద్ద జరుగుతున్న సీతారామ కాలువ పనులను, టన్నెల్ వద్ద జరుగుచున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సత్తుపల్లి



తెలంగాణ జాగృతి అధ్యక్షులు సాగర్, రియజ్ అహ్మద్, హెచ్ ఎంఎస్ జనరల్ సెక్రెటరీ , తిప్పరపు సారయ్య, వై ఆంజనేయులు, కొత్తగూడెం ఏరియా ప్రెసిడెంట్ శ్రీలత, వి శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎం ఆనంద్, ఎండి ఆసిఫ్, ఎండి ఆజాద్ ఖాన్, హెచ్ ఎం ఎస్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి






**నర్సంపేట/నవంబర్ 17 (జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణం మహేశ్వరం గ్రామంలో గల సెయింట్ మేరీ పాఠశాలలో సోమవారం అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను నర్సంపేట మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ దృఢమైన శరీరంలో దృఢమైన మనసు ఉంటుందని విద్యతో పాటు ప్రతి ఒక్కరూ క్రీడలలో రాణించాలని స్వామి వివేకానంద చెప్పినట్టు జ్ఞానం అనేది తరగతి గదిలోనే మాత్రమే కాదు క్రీడా ప్రాంగణంలో కూడా ఉంటుందని ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారుగా ఎదగాలని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ స్పందన మాట్లాడుతూ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవంలో భాగంగా జ్యోతిని వెలిగించడం జరిగింది

ఈ యాన్యువల్ స్పోర్ట్స్ మీటిలో పాల్గొని ప్రతి విద్యార్థి శారీరక దారుఢ్యంపై అవగాహన పొందుతూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ రశ్మిత, పాఠశాల అడ్మినిస్ట్రేటర్ రెవరెండ్ సిస్టర్ మరియా గోరెట్టి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ బస్టాండ్- రోడ్డుమధ్య ట్రాన్స్ఫార్మర్ ప్రజలకు ముప్పే!

### వెంటనే చర్యలు తీసుకోవాలంటూ స్థానికుల విజ్ఞప్తి

**హనుమకొండ బ్యూరో /ధర్మసాగర్ నవంబర్ 17 (జర్నలిస్ట్ వార్త):** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములోని బస్టాండ్ సెంటర్ వద్ద సంవత్సరాలుగా రహదారి మధ్యలోనే నిలిచిన ట్రాన్స్ఫార్మర్ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాలను తెచ్చిపెడుతోంది. రోజూ వేలాది మంది రాకపోకలు జరిగే ముఖ్య ప్రాంతం అయినప్పటికీ, ఈ సమస్యపై సంబంధిత శాఖలు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

బస్టాండ్ పరిసరాల్లో ప్రతిరోజూ వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. రోడ్డుమధ్య ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ వల్ల వాహనాలు తిరగడానికి, ఆగడానికి, దిశ మార్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పలు చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ, ఎప్పుడైనా పెద్ద



ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్న భయం ప్రజల్లో నెలకొంది.

ప్రత్యేకంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం, విద్యుత్ లీకేజీ ప్రమాదం, వాహనాలు జారిపడే పరిస్థితులుఈ ప్రాంతాన్ని ప్రమాదకేంద్రముగా మార్చేస్తున్నాయి. అనేకసార్లు సంబంధిత శాఖలకు గ్రామస్థులు విజ్ఞప్తులు చేసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ప్రజలను మరింత ఆవేదనకు గురిచేస్తోంది. ఈ సందర్భంగా గ్రామస్తుడు సాంబయ్య మాట్లాడుతూ, "రోడ్డు పక్కనే ఇలా ట్రాన్స్ఫార్మర్ ఉండడం వలన రాబోయే రోజుల్లో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ముందస్తు జాగ్రత్తలో భాగంగా అక్కడి నుండి ఈ ట్రాన్స్ఫార్మర్‌ను వెంటనే తొలగించాలని మేము కోరుతున్నాం" అని స్పష్టం చేశారు.

ప్రజలు రక్షణ కోసం ఉండాల్సిన విద్యుత్ సదుపాయం ఇక్కడ మాత్రం ప్రాణాలకు ముప్పుగా మారిందని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర సేవల వాహనాలు కూడా ఈ ప్రాంతంలో రాకపోకలు చేయడానికి ఇబ్బంది పడుతున్నాయి.

ప్రజల భద్రత దృష్ట్యా ట్రాన్స్ఫార్మర్‌ను సురక్షిత ప్రదేశానికి తరలించి, రహదారి విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని స్థానికులు ఘనంగా కోరుతున్నారు. ఎన్నిసార్లు కోరినా పరిష్కారం రాకపోవడంతో, ఈసారి అయినా అధికారులు సమస్యను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

